

# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

ఫిబ్రవరి 2014

సంపుటి : 20 **229** సంచిక : 2




## జ్ఞానానాం పరమం జ్ఞానం। ధ్యానానాం పరమోలయ। యోగానం పరమో యోగో! రామాను కీర్తనమ్ ॥

**రామనామాత్పరోమంత్ర నభూతో నభవిష్యతి।**

రామనామమునకు మించిన ధన్యతకూర్చే మంత్రము ఇంతవరకూలేదు; ఇక ముందునూ ఉండబోవదు. **రమయతీతి రామ–** అంటే ఆనందం కలిగించేది 'రామ' నామమొకటే!

ఒక దీపమును ఇంటి గడపవద్ద నుంచినచో ఇంటిలోనూ, ఇంటి బయటను, వెలుపలను కాన్తిని ప్రకాశింప చేసినట్లే నాలుకయనే గడపపై '**రామ**'యను రెండు అక్షఆములను పలికింపచేసిన బాహ్యామునందునూ, ఆంతర్యమునందునూ జ్ఞానమును ప్రకాశింపచేయగలదు.

రామనామం ఉచ్చరించిన చాల్ను జ్ఞానములో గొప్పజ్ఞానము కలుగుతుంది. ధ్యానములో గొప్ప పవిత్రతనొందుతుంది. యోగములో ప్రాప్తించిన సుఖములో '**రామ**' అనే రెండు అక్షఆల పలుకు ఎంతో గొప్ప యోగాన్ని కలిగిస్తొంది. యోగక్షేమాలు కలుగాలని పెద్దలు ఆశీర్వదించడంలోని అంతరంగ అంతరార్థం అదే! యోగము అంటే కొత్తగా లభించే సుఖలాభములు, క్షేమము అంటే ఉన్న ఐశ్వర్యం పోకుండా ఉండే శుభదాయకము. ఏ మానవుడు నిర్మల చిత్తంతో, నిష్కపటంగా, నామంతో మమేకమై కొలుస్తాడో– అతడు వేలకొలది రాజసూయ యాగములు (అశ్వమేధయాగములు) చేసినంత ఫలసిద్ధి పొందుతాడు. శ్రీరామ నామమును జపించిన వాని కన్నతల్లి, కన్నతండ్రి, గృహిణి, సంతానములే కాదు ఆ వంశమే ధన్యత నొందుతుంది.

విష్ణుసహస్రనామాల్లో భీష్ములవారు **ఆనందః నందనః నందః** అన్నదానికి ఆదిశంకర భగత్పాదులు భాష్యం చెబుతూ ఆయన నందన స్వరూపుడు, ఆనందం కలుగజేయువాడు అన్ని విధాలా ఉత్తమమైన సర్వోన్నతమైన మోక్షం కలిగించే పరమానందమూర్తే శ్రీరాముడు. సత్యమైన, ధర్మమైన, సర్వాంకితమైన భక్తిగలవారిని ఆదరించే అంతరంగం కలవాడు. తాను కష్టాలు పడుతున్ననూ తన వారిని, తనను నమ్ముకున్నవారిని సుఖపెట్టినవాడు శ్రీరాముడొకడే!

జనుల్ని ప్రజానాయకులు మోసగించినట్లు రాముడు మోసగించడు, మోసగింపబడడు.

**సుబ్రహ్మణ్యమ్ - సుబ్రహ్మణ్యమ్। షణ్ముఖనాథా సుబ్రహ్మణ్యమ్। స్తుతిస్తే చాలు. ఈ శక్తిశాలి పదునాలుగు లోకాల్ను శక్తివేలుతో కాపాడుతాడు. తెలుగువారు సుబ్రహ్మణ్యుడు, సుబ్బరాయునిగా కొలుస్తారు. సుబ్రహ్మణ్యుని వాహనం నెమలి. శౌర్యపరాక్రమవంతుడు. విశాఖపట్టణం, పెందుర్తిలోని శారదా పీఠంలో కొలువై ఉన్నాడు. స్వరూపానందేంద్ర స్వామి ఆరాధ్య దైవం, తమిళనాడులో సుబ్రహ్మణ్యేశ్వరునిగా, శరవణునిగా కొలుస్తారు. 'ఆరుప్పడై వీడు' అని తమిళనాడు అంతటా ఆరు క్షేత్రాలున్నాయ్. ఆరు ముఖాలవాడు. కావున ఆర్ముగమ్, షణ్ముఖుడు అంటారు. పార్వతీ పరమేశ్వరుల అనుంగు పుత్రుడు. రాక్షస సంహారకుడు.**

**వేదవేదాంత ఘోషైశ్చ గీతాపాఠార్ముహుర్ముహుః।**
**బోధ్యమానౌ తదా తేన కంచిచోత్థితౌ బలాత్।**

–జ్ఞానధ్యాన వైరాగ్యాలకు మూలమూ వేదాలేనని వల్లెవేసినా ప్రయోజనం ఫలితం కలుగదు. ఉపనిషత్తులు చదివిననూ ఫలితం చేకూరదు. భగవద్గీతా పఠనం పాఠ్యపుస్తకం చదివినట్లు చదివినా చిత్తం మారదు. చిత్తంలో అంకిత భావం, సత్యధర్మాచరణలు దానగుణం లేనిచో అన్నీ వృధాయే! అవయవాలు నిస్తేజములై, వెంట్రుకలు కూడా తెల్లబడి, వినికిడి లోపించి, చర్మం ముడతలు పడి, ఆయ్యో రామా, శ్రీరామా, జగదభిరామా, జననుత సోమా– అని వృద్ధాప్యం సిద్ధించాక వగచిన ప్రయోజనమేమున్నది? ప్రస్తుతం దేశపరిస్థితి అట్లే ఉన్నది.

దేశ సంపదను దోచుకోవడం, సిరిసంపదలొసంగే కామధేను స్వరూపమైన గోవును నిరాదరణకు గురిచేస్తూ, చివరకు వధించి గోమాంసమును అమ్ముకుని తినే దౌర్భాగ్యస్థితిలో దేశం ఉన్నపుడూ, నీతికరమైన జ్ఞానవిద్యకు తిలోదకాలిచ్చినపుడూ, పరస్పారావసర ప్రయోజనాలకై గుణవర్ణపరంగా సంభావించిన చాతుర్వర్ణాలను 'కులములు'గా మార్చి, కులవిభజనా కుటిలులై కులద్వేషములను రగిల్చే పాలకులున్నపుడు, దేశములో సఖ్యత, సమైక్యత ఎక్కడ ఉంటుంది. **'గోబ్రాహ్మణేభ్య శుభమ్ భవతు। సమస్త సన్మంగాళినిభవన్తు, సర్వేజనా స్సుఖినో భవన్తు'** అన్న వేదవాక్యానుసారం శ్రీరాముడు సర్వప్రాణుల క్షేమశ్రేయోపురుషుడై ప్రజానురంజకమైన రామరాజ్యంగా పాలించిన రాముణ్ణి ఆదర్శంగా తీసుకొనే కదా ప్రజారాజ్యం ఏర్పడింది! అంబేద్కరయినా, గాంధీయైనా నెహ్రూ అయినా ఎవరైనా రామపాలిత, రామరాజ్యాన్నే కదా ఆదర్శంగా తీసుకున్నారు. ఏ ప్రాణినీ ప్రమాదకరమైన పామునూ, పులినీ, సింహాన్నీ చంపకూడదని చట్టం రూపొందించారు. అన్నపుడు అది రామరాజ్య పాలనాదర్శమే! గాంధీగారు ప్రాణాలు విడిచేముందు '**హేరామ్**' అన్నారు.

కానీ దేశంలోగానీ, పాలకుల్లోకానీ, ప్రతిపక్షాల్లో కానీ 'రాముని' పేరుకూ, రాముని ఆదర్శానికీ తావీయకుండా చేశారు. యోగానం పరమం। యాగానం। రామానుకీర్తనం పరమజ్ఞానం యనే ధర్మసూత్రాచరణపరులుగా పాలకపౌరులు 2014 సంవత్సరం తీర్చిదిద్దగలరని విశ్వసిద్దాం! 'శుభమ్భవతు.'



బుధజన విధేయుడు
**– గోటేటి శ్రీరామారావు**


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

# శ్రీ వేంకట సమో దేవో నాస్తి ముహీతలే!



పుష్పాలును ఊరేగింపుగా తీసుకెడుతున్న టీటీడీ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు




వేంకటేశా! వేల్పులకు వేల్పగు శ్రీనివాసా! నీవుండేది ఆ ఏడుకొండల పైనయ్యా! నేనుండేది ఈ నేలపైనయ్యా! నీవెపుడు నిదురపోతావో తెలియదు. నేనూ ఎపుడు నిదురకేగుతానో తెలియదు. నిదురించినా, మేల్కొంచినా, నీ పుష్పయాగ సంరంభమే నావంటి భక్తుల అంతరంగమును ఓలలాడిస్తుంది! ఏడేడు లోకాల్లోని ఏ వేల్పులకూ జరుగని వైభవమంతా నీకే జరుగుతున్నది. ఎన్ని రంగుల పూలు, ఎన్ని టన్నుల పూలు, మన్నుమిన్నును మమేకం చేస్తూన్న పూలబుట్టలూ చూస్తుంటే మమ్మానందడోలికల్లో ఓలలాడిస్తున్నదయ్యా! అలిమేలు మంగనాథా, అవనిజనుల పూజలు అందుకోవయా! చేదుకోవయా మా అం'బ'ర చుంబిత వందనమందుకో!

శ్రీవారి ఆలయంలో పుష్పయాగం కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. టీటీడీ గార్డెన్ విభాగం వారు స్వామివారి కైంకర్యా నికి ఎనిమిది టన్నుల బరువు కలిగిన 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను తరలించారు. ఇందులో చామంతి, లిలీల, వృక్షి, రోజాలు, మల్లెలు, కనకాంబరాలు, తామరలు, కలువలు, మొగలిరేకులు, మాను సంపంగి వంటి పుష్పాలతో పాటు మరువం. దవణం, బిల్వం, కదిరిపచ్చ, పన్నీరాకు,

# ఏడుకొండల శ్రీనివాసా - ఏడేడు లోకాల ఏవేల్పుకూ జరగని పుష్పయాగము నీకే జరుగుతున్నదయా!

తులసి పత్రాలు ఉన్నాయి. అలాగే ఈ ఏడాది అత్యంత ధర కలిగిన మదిలం పువ్వులను కూడా పుష్పయాగంలో వినియోగించారు. కార్యక్రమంలో భాగంగా తిరుమల పాపవినాశనం మార్గంలోని టీటీడీ గార్డెన్ నుంచి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలను టీటీడీ ఉద్యోగులు తీసుకుని వచ్చారు. శ్రీవారి సేవకులు గోవింద నామ స్మరణల మధ్య ఆలయం వరకూ గంపలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఇన్ని రకాల పుష్పాలను ఒకేసారి చూసిన భక్తులు ఆనందపరవశులయ్యారు. మరికొంతమంది సేవకులు స్వామి కైంకర్యానికి పుష్పాలను తీసుకెళ్లటం పూర్వజన్మ సుకృతంగా భావించారు. ●

# ఎంత ధన్యత చెందాము ఏడుకొండల వేంకటనాథా!



శ్రీవారి ఆలయం వద్ద పుష్పాలతో శ్రీవారి సేవకులు (ఇన్‌సెట్‌లో) ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మదిలం పుష్పాలు



ఉత్సవమూర్తులకు నిలువెత్తు నివేదన




# ఫిబ్రవరి 3 తేదీ అనేసరికి గుండెల్లో గుబులు పెరుగుతుంది. అలనాటి సంచనాల రోజు గుర్తుకొస్తుంది

## ఆ వీరాధివీరుడు ధీరాధిధీరుడు 'ఆంధ్రకేసరి'

ఫిబ్రవరి 3వ తేదీకి భారతదేశ చరిత్రలో ఒక విశిష్టమైన స్థానం వుంది. అది తెలుగువారి గుండెల్లో ధైర్యం నూరిపోసి చిర స్థాయిగా నిల్చిపోయినది.

అది 'గుండు' నెదిరించిన 'గుండె'కు సంబంధించిన సంఘటన!

సరిగ్గా 85 ఏళ్ళ క్రితం ఫిబ్రవరి 3, 1928 ఉదయాన్నే మద్రాస్ ప్రజానీకం, మహిళలు, పిల్లలు, వృద్ధులు, కార్మికులు, కర్షకులు ఒకరేమిటి ఆబాలగోపాలం మద్రాస్ పురవీధుల్లోకి సముద్రకెరటాల్లా ఉప్పొంగి పొర్లివచ్చారు. సుమారు పదిమైళ్ళ పొడవూ, పదిమైళ్ల వెడల్పు గల చెన్నపట్నం నగర వీధులు జన ప్రవాహంతో నిండిపోయాయి.

సుమారు ఉదయం 11 గంటలకు స్వయంగా ఆంధ్ర కేసరి (ప్రకాశం పంతులుగారు) పరిస్థితులను పర్యవేక్షించడానికి బయలుదేరారు. ఎటువైపు వెళ్ళినా, ఎటుచూసినా నల్లజెండాలే. ఇసుకవేస్తే రాలని జనం! హర్తాళ్ వాతావరణం! నగరం వేడెక్కి పోతోంది.



క్షణం క్షణం మద్రాస్ నగరం, ప్రకాశంగారి పిలుపునకు (కాంగ్రెస్ వారి ప్రథమ నిర్ణయం మేరకు) ప్రజలు స్పందిస్తూ "సైమన్ తిరిగిపో" (Symon Go Back) అని నినదిస్తుండగా నగరం యావత్తూ దద్దరిల్లింది. తెల్లవారి గుండె కుప్పకూలింది.

**1927**లో భారతదేశానికి పట్టిన పెద్దకీడు 'సైమన్ కమిషన్' నియామకం. మన దేశానికి అనువైన రాజ్యాంగ చట్ట సవరణలు, సంస్కరణలు సూచించడానికి బ్రిటీష్ ప్రభుత్వం సర్ సైమన్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో కూడిన ఒక కమిషన్‌ను నియమించి, భారతదేశంలో పర్యటించవలసిందిగా పంపింది. (ఇప్పటి ఆంధ్ర విభజనలా)ఈ ఏడుగురిలో భారతీయులు ఒక్కరూ లేరు.

అంతేకాకుండా మన నాయకులనుగాని, కాంగ్రెస్‌నుగాని సంప్రదించనూ లేదు. ఇది యావత్ భారతావనికి అవమానకరం. ఇటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అటు అన్ని వర్గాల ప్రజలు కోపాగ్నితో రెచ్చిపోయారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనాయి. తర తమ భేదాలు, కోపాలు మరచి ముక్తకంఠంతో ఇటు ప్రజలు, అటు నాయకులు ఒకే ఒక అజెండా చేపట్టారు. అదే **సైమన్ కమిషన్ బహిష్కరణ**. అసలు ఈ కమిషన్‌ను తిరస్కరించి, నల్లజెండాలను ప్రదర్శించి, వ్యతిరేక నినాదాలతో తరిమివేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేనా, ఇంకా ఈ కమిషన్ వారికి ఎవ్వరూ, ఏ విధమైన సమాచారం గానీ, సహాయం కాని ఇవ్వ కుండా, నివాసం, ఆహారం కూడా దక్కనీయకూడదనీ, సమస్త ప్రజానీకం నిర్ణయించారు. ఇది భారత స్వాతంత్ర్య పోరాటంలో ఓ అనూహ్య ఘట్టం.

దక్షిణ భారతంలో ఈ చారిత్రక ఉద్యమం బాధ్యతలు శ్రీ టంగుటూరి ప్రకాశం గారికి, శ్రీశ్రీనివాస అయ్యంగారికి అప్పజెప్పబడినవి. వీరిరువురూ ఆ సమయంలో ఢిల్లీలో ఉన్నారు. కమిషన్ ఫిబ్రవరి 3, 1928 బొంబాయిలో దిగనున్నది. హర్తాళ్ ఆరోజుకి తారస్థాయికి చేరనుంది. ఆఖరిక్షణాన శ్రీనివాస అయ్యర్ హర్తాళ్‌కు రాలేదు.

కాంగ్రెస్ అధిష్టానం వారు జరుగబోయే బీభత్సానికి జంకి, హర్తాళ్‌ను ఉపసంహరించవలసిందిగా ద్వితీయ తీర్మానం చేశారు. 'ఆంధ్రకేసరి'కి ఈ తీర్మానం పిరికితనంగానూ, అనుచితంగా తోచింది. ఆశ్చర్యచకితుడ్ని చేసింది. ప్రకాశంగారి స్వహస్తాలతో వారి స్వీయ చరిత్రలో రాసుకున్న నిజాలు ఇలా ఉన్నాయి.

"....... దీనిని బట్టి కార్యనిర్వాహక వర్గం ఎంతటి బలహీనుల చేతిలో పడి పోయిందో తెలుస్తూనే ఉంది.. నిజానికి ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులకు లోనయినా, వెనుకంజ వెయ్యడమన్నది ఈ జన్మలో లేదు మనకి! చాలా లోతుగానూ, దీర్ఘంగానూ ఆలోచించాను. దారి పొడుగునా ఆలోచిస్తూనే ఉన్నాను. కార్యనిర్వాహక వర్గం వారి ప్రథమ తీర్మానం ప్రకారం హర్తాళ్ జరపడమే న్యాయమనీ నిశ్చయించి, మద్రాస్ పౌరులకు హర్తాళ్ జరుపవలసిందిగా ఆదేశిస్తూ సందేశం ఇచ్చాను".

ఈ విన్నపాన్ని మన్నించిన మద్రాస్ పౌరులు బ్రహ్మాండమైన హర్తాళ్ జరిపారు. ఇంత ఘనంగా సంపూర్ణ విజయంగా మరే ఇతర రాష్ట్రంలోనూ జరుగలేదు. అన్ని మతాలవారు, అన్ని కులాలవారు, తమ తమ విధులు, వ్యాపారాలు పూర్తిగా బంద్ చేసి, భూమి ఈనిన విధంగా పురవీధుల్లోకి సముద్రకెరటంలా వచ్చేశారు.

అలాగే శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీస్ బందో బస్తుతోపాటు, మిలటరీ సహాయం కూడా బ్రిటీష్ వారు తీసు

(తరువాయి 6వ పేజీలో)

## అంతులేని సిరులను దేశానికి అర్పణ చేసి, అతి దుర్భర దారిద్ర్యంలో అసువులు వీడిన రాజకీయనాయకుడెవరున్నారు?

## - ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశమే! -

క్లిష్ట పరిస్థితుల్లో కష్టపడి, 'లా' చదువుకుని, నీతినిజాయితీలు గల లాయర్‌గా వాదనం చేసి తెల్లజాతి జడ్జీలను గడగడలాడించిన టంగుటూరి ప్రకాశం పంతులు స్థిరచరాస్తులు ఆ రోజుల్లోనే లక్షలకు పైగా ఉన్నాయ్. వివరాలకు పోతే!

1. ఊటీలో రెండు లక్షలు ఖరీదు చేసే రెండు బంగళాలు 2. మద్రాసులోని మైలాపూర్‌లో లక్షలు ఖరీదుచేసే ఇల్లు, తోట 3. రాజమహేంద్రవరంలో ఇల్లు, 6వేల గజముల స్థలము 4. ఆ రాజమహేంద్రవరంలోనే జైలు పక్కగా 100 ఎకరముల భూమి 5. పశ్చిమ గోదావరి జిల్లా పోణంగిలో 40 ఎకరముల పొలము 6. లక్షల రూపాయల రైల్వే షేర్లు 7. ఒక లక్ష విలువగల ప్రభుత్వ బాండ్లు 8. మద్రాసు కార్పొరేషన్‌లో 15 వేల రూపాయల డిబెంచర్లు 9. ఆంధ్రా బ్యాంక్‌లో 50 వేల రూపాయల డిపాజిట్లు– ఈ అంచనాలు లెఖ్ఖ కడితే కోట్ల రూపాయల స్థిరచరాస్తులు. 1921 సం॥ గాంధీజీ పిలుపునందుకుని న్యాయవాద వృత్తిని వదులుకుని స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అందులకై 'స్వరాజ్య' స్థాపించి, అకుంఠిత దీక్షతో అకళంక ప్రతిభతో, ఆరున్నర దశాబ్దాల దేశసేవలో ఆస్తులన్నిటినీ అర్పణ చేసి, చివరిరోజుల్లో చిల్లు జేబుల ఖద్దరు లాల్చీ– ఎవరైనా రైలు టికెట్టు కొనిస్తే ప్రయాణం చేయడం, డబ్బులేనపుడు ఉపవాసం చేసి, చినిగిన చొక్కాను తానే కుట్టుకుని 1957వ సం॥మే 20వ తేదీన దుర్భర దారిద్రావస్థలో మరణించిన మహానాయకుడు, గాంధీకిగానీ, నెహ్రూకుగానీ ఆ కీర్తి లేదు. ఆ పుణ్యమూర్తి వంటి రాజకీయ నాయకుడు తిరిగిపుట్టలేదు. పుట్టడు కూడా! కానీ కాంగ్రెసు ఆయనకు చేసిన ద్రోహం ఇంతా అంతా కాదు. కానీ ప్రజల గుండెల్లోనే ఆయన ఉండిపోయాడు.

(5వ పేజీ తరువాయి) కున్నారు. కట్టుదిట్టాలు ముమ్మరం చేశారు. పోలీసులు, మిలటరీవారు బారులు తీరి ఉన్నారు. అన్ని ప్రధాన మార్గాలు మూసేశారు. ప్రకాశం గారి కారును నాలుగు చోట్ల నిలిపివేశారు. ఆయన భీతిల్లలేదు. ప్రకాశంగారు కాలినడక ప్రారంభించారు.

ప్రకాశంగారిని చూడగానే ఒక్కసారి ప్రజలు ఉత్సాహంతో రెచ్చిపోయారు. ఇదే అదనుగా కొంతమంది అసాంఘిక శక్తులు దుకాణాలపై, పోలీసులపై రాళ్ళు రువ్వారు. పోలీసులు అదుపుచేయడానికి శాయశక్తులా ప్రయత్నించారు. పరిస్థితి అదుపుతప్పడంతో కాల్పులు జరిపారు.

హైకోర్టు ముందు ఒక యువకుడి శరీరంలోంచి గుండు దూసుకుపోయింది. ఆ యువకుడు అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయాడు. తోక తొక్కిన త్రాచుపాములా, ఆకలితో ఉన్న సింహంలా రెచ్చిపోయారు ప్రకాశం పంతులు. మృతదేహానికి దగ్గర అవుతున్నాడు. పక్కనున్న ప్రజలు, శ్రేయోభిలాషులు భయాందోళనలతో ఆయనని ఆపడానికి పరుగులు తీస్తున్నారు. ఎవరు ఎటునుంచి ప్రకాశాన్ని కూడా కాలుస్తారో అన్న భయం ప్రజల్లో గూడుకట్టుకున్నట్లున్నది. ఒక సిపాయి 'ఉగ్ర నరసింహం' ప్రకాశంగారి గుండెకు తుపాకీ ఎక్కుపెట్టి అడ్డగించాడు. ప్రకాశంగారు బెదరలేదు. "దారి వదలు" అంటూ గర్జించాడు. "వీల్లేదు పంతంగా వస్తే కాల్చివేయాల్సి వస్తుంది" అదమాయించాడు సిపాయి. గుండెపై తుపాకీ గురిపెట్టాడు. దబాయింపు, బెదరింపులకు జంకేవాడా ప్రకాశం. "దమ్ముంటే కాల్చు" అటూ తుపాకీకెదురు సాగుతూ, గుండెనెదురొడ్డి గర్జించాడు ప్రకాశం. "ఆయన ఎవరనుకున్నావు? 'ప్రకాశం పంతులు' గారు సింహపరాక్రముడు. "ఆంధ్రకేసరిరా ధైర్యం ఉంటే కాల్చురా" పక్కన ఉన్న ప్రకాశంగారితో ఉన్న దేశభక్తుడు బిగ్గరగా అరిచాడు. అంత అల్ల కల్లోలంలో కూడా నిశ్శబ్దం. జనులుద్రేకులయ్యారు. ప్రకాశం గారిలోని ధీరత చూసారు. 'ఆంధ్రకేసరి జిందాబాద్! సైమన్ గోబ్యాక్' నినాదాలు చేస్తూ గాండ్రించే పులుల్లా ముందుకు దూసుకెళ్ళారు. సిపాయి చేతులు వణికాయి. తుపాకి నేలకు జారింది. సిపాయి దారి వదిలాడు. ఈ గర్భిత, భీకర చారిత్రాత్మక ఘటనతో 'ఆంధ్రకేసరి' ధైర్యసాహసాలు దశదిశలా వ్యాపించాయి. అది మొదలు 'ప్రకాశం అంటే ప్రజలు – ప్రజ అంటే ప్రకాశం' అని ముద్రపడిపోయింది. కాల్చబడిన ఆ మృతదేహం 'పార్థసారథి'గా తెలుసుకుని గుండెకు హత్తుకొని తెలుగు సోదర వీరమరణానికి సంతాపం తెలియపరిచారు. ఆ రోజు రోజంతా హర్తాళ్‌ను పర్యవేక్షిస్తూ, పార్థసారథి బలిదానం, ప్రాణత్యాగం సాక్షిగా నగరమంతా స్వయంగా తిరుగుతూ, హర్తాళ్‌ను సంపూర్ణంగా విజయవంతం చేశారు. తెలుగువాడి సామర్థ్యం, సామరస్యాన్ని ఆ రోజుల్లోనే చూపారు ప్రకాశం పంతులు గారు.

ప్రకాశంగారి మరొక చిరస్మరణీయ సాహసకృత్యం మరొకటి ఉంది. అంత ప్రచారానికి రాలేదు. హర్తాళ్ భరతమాత దాస్యవిమోచనకైతే, రెండవది తెలుగుతల్లి రజాకార్ల రంకెలూ, రణసిద్ధాంతాల నుంచి విముక్తికి జరిగింది. పంతులుగారు అసమానమైన కర్మయోగి, కౌటిల్యం స్వార్థం లేని స్థిర సంకల్పుడు. ధైర్యసాహసాలు ఆయనకు కవచకుండలాలు. ఆకారం, ఆవేశభావం, గంభీరం, హృదయం మాత్రం దయార్ద్రం.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతున్న రోజులవి. హైదరాబాద్‌లో రజాకార్ల దురాగతాలు జరుగుతున్నాయ్. మునగాల పరగణాలలో అల్లర్లు, అరాచకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అప్పట్లో ఈ పరగణాలు ఆంధ్రప్రదేశ్‌లో భాగమే. అది విని ప్రకాశంగారు ఒక రోజు జగ్గయ్యపేట వచ్చారు. మునగాల పరగణాలు నిజాం రాష్ట్రం మధ్యలో ఉండటం వలన రాకపోకలు జరిగే అవకాశం లేదు. కానీ ప్రకాశంగారు స్వయంగా వారి దగ్గరకు వెళ్ళి వారి సాధకబాధకాలు, యోగక్షేమాలు తెలుసుకోదలిచారు. ఆ రోజులలో నిజాం రాష్ట్రం గుండా ప్రయాణం చేయడమంటే చాలా ప్రమాదకరం. అయితే ప్రమాదమెక్కడ ఉంటే ప్రకాశం అక్కడే ఉంటాడు. రజాకార్లు దారి కాచి ముట్టడించి, హత్యలు చేస్తూ దోచుకుంటున్నారు. ఈ విషయం తెలిసి అప్పటి అక్కడికి ఎస్.ఐ. వచ్చి ప్రకాశం పంతులుగారిని 'అంతటి సాహసానికి ఒడికట్టవద్దు. రజాకార్ల మధ్యలోకి పోయినవారెవరూ తిరిగి వచ్చి బట్టకట్టిన వారు లేరు" అని రుజువులతో సహా చెప్పాడు. పంతులుగారు భీతిచెందలేదు. "అరే ఎస్.ఐ. ఏమి జరిగినా సరే! వెళ్ళితీరవలసిందేరా! అక్కడ మనవాళ్ళ అగచాట్లు పడుతూ ఉంటే, మనమిక్కడ కూర్చుని ఉబుసు పోక మాటలు చెప్పుకుంటూ చేతులు ముడుచుకుని ఉంటామా" అన్నారు.

అక్కడి తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయిన శ్రీవాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్‌గారితో 'నీవు ప్రెసిడెంటువు కదా! నువ్వూ వస్తావా? నీకు గుండె దడగా ఉందా?" అని అడిగారు.

## ప్రకాశంగారు పదేళ్ళు పాలనంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ నెం.1 రాష్ట్రంగా ఉండేది.

"పంతులుగారు! ఇంత వృద్ధులు మీరే వెళుతూ ఉంటే యువకులమెలా ఉపేక్షించి ఉంటాం? నేనూ వస్తా" అని కారెక్కారు. కారు బయలుదేరింది. పాలేటి దగ్గరకు చేరుకుంది. అవతలి దరిన నిజాం రాష్ట్రం. రోడ్డుకు రెండు వైపులా కందకాలు తీశారు. రోడ్డుకి అడ్డంగా లావాటి మొకును బిగించారు. కార్లను అడ్డగిస్తున్నారు. కత్తులతో పచార్లు చేస్తున్నారు. అది గమనించి పంతులుగారు డ్రైవర్‌తో "భయపడ కుండా వేగంగా కారు పోనియ్యి. నీ తెలివి, నేర్పుతో వారికి చిక్కకుండా పోనిచ్చే సమయం వచ్చింది. నైపుణ్యం చూపించరా" గద్దించి అన్నాడు. డ్రైవర్ తెగింపుతో వేగంగా దూసుకుపోయాడు. రజాకార్లు కత్తులతో, చాలా దూరం కారుని వెంబడిం చారు. తర్వాత ఆయన కోదాడ చేరుకున్నారు. అక్కడా రజాకార్లు చుట్టుముట్టారు. కారు దిగమన్నారు. పంతులుగారు నిరాకరించారు. నిజాం కలెక్టరు దూరంలో ఉన్న బంగళా నుంచి ఇది గమనించి, జవాన్లను పంపి ఆ కారులోని వాళ్ళను బంగళాకు తీసుకురమ్మన్నాడు. జవాను ఈ మాట చెప్పగా ప్రకాశంగారు తన గంభీర స్వరంతో ఈ 'రజాకార్ల హంగామాను చూస్తూ వాళ్ళని విచారించలేని కలెక్టరు ఒక కలెక్టరా?" అని గద్దించాడు. ఇంతలో రజాకార్లు చుట్టుముట్టారు. కత్తులు దూశారు. అరుపులు బొబ్బలతో మీద మీదకి వస్తున్నారు. జవాన్లు రజాకార్లతో రహస్యంగా "వీరిని హైదరాబాద్‌కు పంపి, అక్కడ ఖైదు చేస్తామని, వీరి దగ్గర రహస్య పత్రాలున్నాయని కలెక్టరు దగ్గరికి బందీలుగా తీసుకెళ్తున్నామని" చెప్పి కలెక్టరు దగ్గరకు చేరవేశారు.

కలెక్టరుగారే స్వయంగా వచ్చి "అయ్యా! నేను మీ శిష్యుడను, నాది కర్నూలు జిల్లా, మీరు ప్రాక్టీసు చేసే రోజుల్లో కొన్నాళ్ళు మీ దగ్గర పనిచేశాను. మీరు ఇక్కడికి రావడం చాలా సాహసం. మీరు టీ తాగండి" అని గౌరవపూర్వకంగా అన్నాడు. ఇది గమనించిన రజాకార్లు బంగళాలోకి దూసుకువస్తున్నారు. పోలీసులు ఆపుతున్నారు. ఇంతలో ప్రకాశంగారి కారు వారి మధ్యలో నుంచి దూసుకువెళ్ళి పరగణాలకు చేరుకుంది. ప్రకాశంగారు అక్కడి ప్రజలను కలిసి, వారి యోగక్షేమాలు తెలుసుకుని రాసుకున్నారు. తరువాత దీనికి ఒకటే మార్గం నిర్దేశించారు. **తెలుగు వారందరూ కలిసికట్టుగా ఒకే రాష్ట్రం, అదే విశాలాంధ్ర, (ఆంధ్రప్రదేశ్), హైదరాబాద్ సంస్థానంలో ఉన్న తెలుగు ప్రజలు పరగణాలలో ఉన్న తెలుగు ప్రజలు కలిసి ఒక రాష్ట్రంగా ఏర్పడితేనే తెలంగాణాలోని తెలుగు ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా, బానిస జీవితానికి స్వస్తి చెప్పగలరు అందుకే, ఇంతటి ముందుచూపుతో కర్నూలును తాత్కాలిక రాజధానిగా చేశారు.** మొదటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు సమైక్య నినాదాన్ని, సమగ్రాభివృద్ధిని, గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి అతి కొద్దికాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మాటే ఒక జి.వో.గా సంక్షేమ కార్యక్రమాలు సత్వరంగా కాలం వృధా కాకుండా చేపట్టారు. మద్రాస్‌రాష్ట్రంలో ఉన్న రోజులలో కూడా తెలుగువాడి ఆత్మగౌరవాన్ని, తెలుగువాడి ఐక్యతను మనసా, వాచా, కర్మణా ప్రకాశం చాటిచెప్పారు. ఈ రెండు చారిత్రాత్మక సంఘటనలు ఆంధ్రకేసరి తెలుగువాడి సమైక్యత అనే ఆశయానికి చారిత్రక రుజువులు. అదే విధంగా పంతులుగారు గ్రామస్వరాజ్యాన్ని ఆకాంక్షించారు. పాటుపడ్డారు. అందుకే ప్రకాశం గారి జన్మదినాన్ని గ్రామ స్వరాజ్య దినంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ●

Lovely Stay at Holy Tirupathi The Gateway of Lord Balaji

HOTEL MAYURA


204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

# సాక్షాత్తూ శ్రీనివాసునితోనే పాచికలాడిన పరమభక్తుడు - హాథీరామ్ బావాజీ

భగవంతుడూ, నిర్గుణుడూ, నిరూపుడూ అంటారుగానీ, కలియుగదైవం వేంకటేశ్వరుడు ఎందరికో స్వప్న దర్శనం యిచ్చాడు. దర్శనం యివ్వకుండానే అభీష్టాలు సిద్ధింపచేసాడు. హథీరాం బావాజీ వంటివారితో పాచికలాడాడు. తిరుమల వెళ్ళినపుడు హథీరామ్ మఠం ద్వారా వైకుంఠ ప్రవేశద్వారానికి మెట్లెక్కి వెడ్తున్నప్పుడు మఠం గోడపై శ్రీనివాసుడు బావాజీతో పాచికలాడుతున్న బొమ్మ స్ఫుటంగా కనిపిస్తుంది. ఇపుడున్నదో, కొట్టివేశారో తెలియదు గానీ, చాలాకాలంగా పెద్దగా వారిరువురూ పాచికలాడుతున్నట్లే కనిపించేది.


వేంకటేశ్వరుడు దక్షిణభారత దేశంలోని శేషాచలం కొండల్లో వెలసినవాడు. ఉత్తర భారతదేశంలో ప్రచారంలోఉన్న రామానుజ సాంప్రదాయానికి చెందిన పరమ వైష్ణవభక్తుడు హథీరామ్ బావాజీ దక్షిణ దేశ వైష్ణవక్షేత్రాలను దర్శిస్తూ, ఎక్కడో శేషాచలం కొండల్లోని వేంకటేశ్వరుని ఆలయాన్ని దర్శించి, ఆ స్వయంభూ విగ్రహాన్ని దర్శించి, తొలిదర్శనంలోనే ఆయనకు అంకితభక్తుడై అక్కడే స్థిరపడిపోయాడు. వేంకటేశ్వరస్వామి బావాజీ అంకితభక్తుడు కావడం చూచి, సమ్మోహితుడై ఆనంద నిలయం దాటి వచ్చి, అక్కడున్న తిన్నెపై కూర్చుని బావాజీతో పాచికలాడేవాడు. అక్కడతి సమీపంలోనే చిన్నగా నిర్మించబడిన మఠం వేంకటేశ్వరుని కరుణతో పెద్దదైంది. బాలాజీ బాలాజీ అంటూ నిత్యకైంకర్యాలను బావాజీయే చూసేవాడు. విజయనగరం రాజుల తరువాత శ్రీవేంకటేశ్వరాలయం నిర్వహణ వ్యవహారాలను హథీరాంజీయే చూసేవాడు. 1843 సం॥లోని వాడు హథీరామ్‌జీ. 1843 నుంచీ 1933 వరకూ హథీరాంజీ మఠంవారే ఆలయ పాలన, పరిరక్షణ, స్వామివారికి వచ్చే ఆదాయంలో ఆభరణాలు, వాహనాలు, ఉత్సవాలు, ఊరేగింపులు చేయించడంలో హథీరామ్ బావాజీ కారకుడూ, శ్రీనివాసునికి ఆంతరంగిక భక్తుడయ్యాడు. ఇక్కారణంగానే శ్రీవారు ఆనందనిలయం దాటి హాథీరామ్ దగ్గరకు వచ్చేవారు.

భగవంతుని దగ్గరకు భక్తుడు వెళ్ళడమనేది సహజమే. కానీ కోటిదేవతల సమాహారమైన శ్రీవారు భక్తుని దగ్గరకు వెళ్ళడం, ఆ భక్తుని వద్ద కూర్చుని పాచికలాడడమనేది ఆశ్చర్యకర విషయమే అనుకోవాలి. హాథీరామ్ బావాజీ భక్తి పరాకాష్టయనే చెప్పుకోవాలి. అందుకు బావాజీ, బాలాజీ (శ్రీనివాసుని) అర్చనాభిషేక ఉత్సవాల్లో ఏ కొఱత కలుగకుండా కళ్ళప్పగించి చూచేవాడు.



## బావాజీ నుంచి అర్జున్‌దాస్ దాకా...

మహంతు బావాజీ పేరుతో తిరుమల ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత సేవలో గోక్షీర నివేదనం, నవనీత హారతి సమర్పించే ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఆ నాటి నుంచి నేటి హథీరామ్ మహంతు అర్జున్‌దాస్ లేదా మఠానికి చెందిన సాధువులు / బైరాగులు ప్రతిరోజూ వేకువజామున సుప్రభాతవేళకు ముందు ఆలయానికి వెళ్ళి సంప్రదాయంగా హారతి అందజేస్తున్నారు.



మహంతు అర్జున్‌దాస్


మహంతుల కాలంలో శ్రీవారి ఆలయానికి ధర్మకర్త మహంతు సేవాదాస్. మహంతుల అధికార మద్దతు సీలుకే అధికారం. స్వామివారికి ప్రియమైన విష్వక్సేనుడు. ఈ సేవాదాసు కాలంలోనే పుష్కరిణి జలకేళీవిలాసం మండపోత్సవం జరిగింది. రెండవ ధర్మకర్తగా వచ్చిన ధర్మదాసు కపిలతీర్థం పుష్కరిణిని, సంధ్యావందన మండప పునరుద్ధరణ చేసారు. 1878లో తిరుమల ఆలయంలోని పడికావలి, గోపురం, గోపుర మహాద్వారములను పునరుద్ధరింప చేసారు. మహంతు ప్రయాగదాసు కాలంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాలను వేగవంతంగా చేసారు. 33సంవత్సరాల కాలంలో ఆయన తిరుమల క్షేత్ర కార్యములు ఈనాటి తిరుమల తిరుపతి దేవస్థానముల అభివృద్ధి కార్యక్రమాలకు సూచికగా కనిపిస్తున్నాయ్. 1908లో ఆలయ శిఖరంపై (ఆనంద నిలయం)పై బంగారు కలశం, భక్తులు సులభంగా తిరుమల చేరుకోవడానికి అలిపిరి నుంచీ కాలిబాట, కాలిబాటలో విద్యుద్దీపాలు, భక్తుల వసతికై ధర్మసత్రాలు నిర్మించారు. శుభ్రత, వైద్య సౌకర్యం, భక్తుల మౌలిక సౌకర్యాలపై అత్యున్నత శ్రద్ధచూపారు. తిరుపతిలో పాత హుజూర్ భవనము, తిరుపతిలో శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల, ప్రాచ్యకళా ప్రదర్శనశాల, ఆయుర్వేద పాఠశాల, ఇతర ప్రాంతాల భక్తులు యిక్కడ స్థిరంగా ఉండటం కోసం వసతిగృహాలు, శ్రీవారి సేవలకు వెండి పాత్రలూ, స్వామివారి మూలవిగ్రహానికి వజ్రవైఢూర్య నగలూ, రత్నఖచిత స్వర్ణ కిరీటాలు వారు చేయించినవే. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఏర్పడి, పాలనా పరిపాలపు బోర్డు ఏర్పడడంతో 1933 సం॥తో మహంతుల శకం ముగిసింది. ●

ధర రూ. 1000/- మాత్రమే

**ఇంద్రజాల తాయత్తు** Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.

మల్లంపల్లి రామలింగ శాస్త్రి



పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం** Since 1975

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam


Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024 *T&C Apply

Ph. : 044-24837505, 09840259871

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది

**అంబికా దర్బార్‌బత్తి**



# బ్రహ్మకు ఆలయాలు లేవంటారు! కానీ మన రాష్ట్రంలోనే బ్రహ్మకు ఆలయం ఉన్నది!!



సృష్టికర్తగా బ్రహ్మకు ఓ విశిష్ట స్థానాన్ని కల్పించాడు విష్ణుమూర్తి. విష్ణు నాభినుంచే బ్రహ్మపుట్టినాడన్నది పురాణసత్యం. అయితే ఆయన కించిత్తసత్యం చెప్పాడని పరమశివుడు మహోదగ్రుడై నీకెటువంటి ఆలయాలూ, ఆరాధనా ఉండరాదని శపించాడని లోక ప్రతీతి ఉన్నది. ఆయనకు వత్తాసు పలికిన మొగలికి పూజార్హత ఉండదని కూడా శివుడు శపించాడు. అంతేగాకుండా భృగుమహర్షి తన రాకను గుర్తించని కారణంతో– బ్రహ్మా! నీవు కలియుగాంతం వరకూ పూజార్హతలను కోల్పోదువు గాక!–అని శపించడమే గాకుండా జలమధ్యనే నుండి పోవుటయే గాకుండా, జనులందరి దేవతలకు జరిపే అష్టోత్తర, శత, సహస్రనామ అర్చనలు లేకుండుననగానే, బ్రహ్మకు ఆలయాలు లేకుండా పోయాయి. ఆయన సహధర్మచారిణి, చదువుల తల్లియైన సరస్వతి పేరున, శారదాదేవి పేరు ఆలయాలు నిర్మింపబడిననూ, భర్తయైన బ్రహ్మగారి కచ్చటస్థానముండకపోవడం విచిత్రమే!

కానీ మన రాష్ట్రంలోని గుంటూరు జిల్లా చేబ్రోలులో 18వ శతాబ్దంలోనే రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు బ్రహ్మగారికి భక్తితో ఆలయం నిర్మించినట్టు ఎంతమంది కెరుకోగానీ, నాకు మొన్నమొన్నటి వరకూ తెలియదు.

చతుర్ముఖస్వామిగా కీర్తిగాంచిన బ్రహ్మనిచట బ్రహ్మేశ్వరునిగా భక్తితో ప్రణమిల్లుతారటగానీ, లింగాకారునిగా ఉన్న స్వామికి మాత్రమే నిత్యమూ అభిషేకమూ, అనన్తరం విభూతి ధారణ చేస్తారు.

చతుర్ముఖస్వామిగా అలరారే బ్రహ్మ ఆలయాన్ని, ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతారు గానీ బ్రహ్మగారికి ప్రత్యేక ఉత్సవాలేవీ ఉండవు.

ఓ 50 గజాల పొడవూ, వెడల్పులతో ఉన్న కోనేటి మధ్యలో ఈ ఆలయం ఉన్నది. ఏడడుగుల చదరంగా బ్రహ్మగారి గర్భగుడి, చుట్టూ నాలుగడుగుల విస్తీర్ణంలో గుడి చుట్టూ వరండా, దాని ముందు ధ్వజస్తంభం, గర్భగుడితో గోపురం అన్నీ

**ఈ బ్రహ్మగారి ఆలయం సుందరంగా ఉంచడం తక్క ఒకింత అర్చనా కించిత్ అభిషేకం లేకుండా చేయడం చూస్తుంటే రాచరికపు అలంకార ప్రాయమైన కొందరు రాష్ట్రపతులూ, కాంగ్రెస్ హైకమాండ్ అధికారం క్రింద అణిగి పరిపాలించే ముఖ్యమంత్రులు స్ఫురణకు వస్తున్నారు.**


ఆలయ ఆగమవాస్తు శాస్త్ర ప్రకారమే జరిగింది. జలమధ్యనున్న బ్రహ్మగారి ఆలయం చేరుకోవడానికి 10 అడుగుల వెడల్పుగల వంతెన నిర్మించారు. గర్భగుడిలో 4 అడుగుల యెత్తున, నాలుగడుగుల కైవారం ఉండే శిలాపీఠంపై పద్మాకారాన్ని నిర్మించి, ఆ పద్మాకారం మధ్యలో మూడడుగుల ఎత్తున నలుచదరంగా చతుర్ముఖ బ్రహ్మను కూర్చుండే భంగిమలో ప్రతిష్టించారు.

ఏనుగులపై ఎర్ర ఇసుకను తెచ్చి ఈ ఆలయం నిర్మించడం విశేషాల్లో కెల్లా విశేషం. కోనేటిలో బ్రహ్మగారి ఆలయం ఉన్నప్పటికినీ, నేటికినీ చెక్కుచెదరని శిల్ప సౌందర్యం భక్తులను విస్మయానందులను చేస్తున్నది. ఈ దేవాలయానికి సమీపంలోనే మరి తొమ్మిది ఆలయాలున్నాయ్. గతంలో ఈ ప్రాంతంలో నూరు ఆలయాలున్నట్లు చరిత్రకారులు చెబుతారు. వీటిలో ఉన్న కేశవాలయం బహు ప్రాచీనమే గాకుండా బహుళ ప్రసిద్ధం.

విశాలమైన ప్రాకారాలూ, రాజగోపురాలు, మండపాలు, స్తంభాలూ, ఏకరాతి శిలాశిల్పాలతోనూ ఎంతగా కొలువుతీరిందోననది వర్ణించలేమంటారు. అలాగే రాజ్యలక్ష్మి దేవాలయం, భీమేశ్వరాలయం, వేణుగోపాలస్వామి ఆలయం, నృసింహస్వామి, ఆంజనేయస్వామి, వీరభద్రస్వామి, రంగనాథస్వామి చంద్రమౌళీశ్వరస్వామి, సహస్రలింగేశ్వరస్వామి, నవగ్రహమూర్తులు, నాగేశ్వరాలయం– అన్నీ ప్రక్కప్రక్కనే ఉన్నాయ్. ఇక్కడున్న బ్రహ్మలయంలోని బ్రహ్మ విగ్రహం రూపును చూస్తేనే చాలు అరిష్టములన్నీ తొలగుతాయని భక్తుల విశ్వాసం. ఈ బ్రహ్మేశ్వరాలయాన్ని దేవతామూర్తులతో అష్టదిగ్బంధనం చేసియున్నారని పూర్వుల విశ్వాసం. ఇన్ని ఆలయాలు ఇక్కడ కొలువుదీరి ఉండటం వల్లే తమ ప్రాంతంలో పండిన పొగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, అలాగే ఇక్కడి చేనేతలకు కూడా మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని చేబ్రోలువాసులు గర్వంగా చెపుతుంటారు.

చారిత్రాత్మకంగా ఎంతో పేరున్న చేబ్రోలును తూర్పు చాళుక్యులు వంశానికి చెందిన రెండవ యుద్ధమల్లుడు రాజధానిగా చేసుకుని పరిపాలించినట్లు చారిత్రక కథనం. ఆయన 9వ శతాబ్దానికి చెందినవాడు. ఆ తరువాత పశ్చిమ చాళుక్యులు, కాకతీయ చక్రవర్తి సామంతుడు, సేనాధిపతి అయిన జాయపసేనాని ఈ చేబ్రోలునే రాజధానిగా చేసుకుని పరిపాలించారు. తదనంతరం వెలనాటి చోళులు, ఆపై గోల్కొండ నవాబులు చేబ్రోలును వశం చేసుకుని పరిపాలించినట్లు ఇక్కడి చారిత్రక కథనం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బ్రహ్మకు దేవాలయాన్ని ఏర్పాటు చేసి, ఆ దేవాలయం చుట్టూ మరెన్నో దేవాలయాలను కట్టించిన ఈ ప్రాంతాన్ని సస్యశ్యామల కోమలంగా భాసిల్లేలా తీర్చిదిద్దిన ఘనత ఆనాటి పాలకులదనే చెప్పాలి. ●


Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# శృంగేరీ దక్షిణామ్నాయ శంకర పీఠాధిపత్య గురువర్యులందరూ వేదసారాన్ని ఔపోసన పట్టినవారే! వారికి ఆదిశంకర భగవత్పాదుల పాండితీ గరిమ ఉన్నది.

## - జగద్గురు శ్రీశ్రీ చంద్రశేఖర భారతీ స్వామి తపఃబలం మేరువు కన్నా ఉన్నతమైనది!! -

ఎవరు గురువు అన్న ప్రశ్నను ఆది శంకర భగవత్పాదులే లేవదీసి, సమాధానాన్ని కూడా ఆయనే చెప్పారు:

**అధిగతితత్వః శిష్యహితాయోద్యతః సతతమ్। అన్నారు. 'కోగురుః?'** ఎవరు గురువు ప్రశ్నించిన శంకర భగత్పాదులే పైన ఉదహరించిన ఏకపాదశ్లోకంలో వివరించిన సమాధాన విషయ వివరణకు వచ్చినపుడు– ఆయన గురువుకు రెండు లక్షణాలుండాలన్నారు. (1) శాస్త్రసాంప్రదాయ లక్షణం (జ్ఞానం) చక్కగా తెలిసినవాడై ఉండాలి. నిరంతరం తన శిష్యుల అభ్యుదయం కాంక్షించే వాడై ఉండాలి. ఇందు శిష్యుడు కాబోయేవాని అభ్యుదయం కూడి ఉన్నది. ఆయన కాశీలో గంగాతీరంలో ఉన్నప్పుడు ఆవల ఒడ్డునున్న ఓ శిష్యపరమాణువు శంకరులను దర్శించాలనుకుని గురువును ప్రార్థించారు. గంగ నిండుగా ప్రవహిస్తూన్నది. శంకరులతణ్ణి అనుగ్రహిస్తూ అవతలి తీరం నుంచి ఈవలి తీరంవరకూ పద్మాలనమరింప చేసి, వాటిపై పాదాలుంచుతూ రమ్మన్నారు. ఎంతటి శిష్య వాత్సల్యం లేనిచో అలా నడచి రమ్మంటారు. అలా నడిచి వచ్చినవారే ప్రథమ శిష్యగణంలోని పద్మపాదుడు.

గురుపాదాలను శిష్యుడు ఆశ్రయించాలి. శిష్యునిపై గురువు వాత్సల్యం చూపాలి. శిష్యునికేదేనా సందేహం కలిగితే తీర్చగల సామర్థ్యమూ, సామరస్యమూ గురువు కుండాలి. అలాగే ఇప్పటి పీఠాధిపతి పరమపూజ్య పరమహంస శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థమహాస్వామివారి వరకూ శృంగేరిలో గురుపరంపర కొనసాగుతూండడం ఆది శంకర భగవత్పాదుల వాత్సల్యాంకుర ప్రసాదం.

**ఆచార్యోప్య నాచార్యో భవతి– శ్రూతాత్పరి హరమాణః**

తండ్రివంటి గురువు తనకు తెలిసినది శిష్యునికి వివరించి చెప్పకపోతే గురువు కానేరడు. గురువునందు పరిపూర్ణ విశ్వాసం, వినయం, విధేయం భక్తిగలవాడే శిష్యుడు. ఒకసారి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వాములవారు తమ గురువులను గూర్చి వాక్రుచ్చిన పంచరత్నముల నాకర్ణిద్దాం.

**శ్లో॥ వివేకినం మహాప్రాజ్ఞం ధైర్య ఔదార్య క్షమానిధిమ్।**
**సదాభినవ పూర్వంతం - విద్యాతీర్థ గురుంభజే॥**
**శ్లో॥ విద్యాతీర్థ గురుశ్చాసాశిన్ సదాభినవ పూర్వకః।**
**శారదాపూజనాసక్తః పాయల్లో కసుపూజితః**
**శ్లో॥ విద్యాతీర్థాభిరాచార్యో హృద్యాభినవ పూర్వకః**
**శృంగేరి శారదాపీఠే విరాజిత జగద్గురంః**
**శ్లో॥ విద్యానిధి స్త్వభినవో విద్యాతీర్థాభిదో మహాన్**
**అవిద్యా ద్విప పంచాస్యో జయత్యద్మ జగద్గురుః**
**ఋష్యశృంగ పురాధీశం తుంగాతీర నివాసినమ్।**
**భక్తమోదప్రదం వందే విద్యాతీర్థ మహంగురుమ్॥**

–ఇలా గురుపరంపరా శిష్యానుభక్తి శృంగేరిలో కొనసాగుతూండడమే శృంగేరి జగద్గురువుల గొప్ప సాంప్రదాయం. గురువుల తపోబలం, భక్తులపై వారు చూపే అనుగ్రహాన్నిక్కడ విన్నవిస్తున్నాను:

ఇతఃపూర్వపు శంకరగురుత్పాదులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర భారతీస్వామివారు పీఠాధిపతులు అపార తపః సంపన్నులు. వ్యాసునివలె వేదములు పురాణములు, ఉపనిషత్తులన్నిటినీ ఔపోసనం పట్టినవారు. భక్తులపట్ల, శిష్యుల పట్ల, అపురూప వాత్సల్యం, కరుణ, దయ కలవారు. ఆయన భక్తుల పట్ల ఎంత ఉన్నతమైన కరుణ కలవారో అంతకు మించిన భక్తి, తన్మయత్వం, తపశ్శక్తీ కలవారు. ఆ తప తన్మయత్వంలో ఆయన చెప్పే శ్లోకాలు శిష్యులు వ్రాసుకునేవారు.

**ఓం నిధనపతియేనమః**– అంటూ చంద్రమౌళీశ్వరుని పూజచేస్తూ గంటలు గంటలవరకూ తదైకజ్ఞాన నిమగ్నులై ఉండేవారు. ఒకోసారి కొన్ని రోజులపాటు అలాగే ధ్యానదీక్షలో ఉండేవారు. శిష్యులు పీఠాధిపతి స్నానం చేయకుండా ఉండరాదని. బిందెలతో నీళ్లుపోసి స్నానం చేసేవారు. ఆయన అలా ధ్యానం చేస్తూ, ఈశ్వరదర్శనం పొందుతూ అలా ఉండిపోయేవారు. శిష్యులలాగే దినదినమూ స్నానం చేయించేవారు. ఆహారపానములు కూడా చేసేవారు కాదు. ఆయన్ను అందరూ త్రికాలవేది యనేవారు. ఆయనకు తెలియని విషయమంటూ ఉండేదికాదు. ధ్యానంలో ఉండి అన్నీ చెప్పినట్లుగానే –ఒకసారి నేపాల్ ప్రభువులు ఆపదలో ఉన్నారని శిష్యులకు మంత్రాక్షతలనిచ్చి, ఆ తదైకధ్యానంలోనే ఉత్తరం వ్రాసి యిచ్చి **మీకు వచ్చిన ఉపద్రవం తగ్గిపోతుంది. తిరిగి రాజ్యాధిపత్యం సిద్ధిస్తుందని వ్రాసిపంపారు.** అలాగే ఉపద్రవం వచ్చి, తిరిగి రాజ్యాధికారం దక్కింది. నేపాల్‌రాజు కృతజ్ఞతతో వచ్చి గురువులను దర్శించి, శారదా ఆలయమంతా పాలరాతితో ధవళింపచేసాడు. నేను చూసిన సత్యమిది. ●



### చంద్రశేఖర భారతీ స్వామి! నమో నమః

మహానుభావుడు, జీవన్ముక్తుడు చంద్రశేఖరభారతీ స్వామివారు అపురూపమైన తపసంపన్నులు, మహిమాన్వితులు శృంగేరి పీఠాధిపత్యం వహించారు. ఆయన భక్తి తీవ్రంగా ఉండేది. స్వామివారు తన్మయత్వస్థితిలో ఉన్నప్పుడు చెప్పే శ్లోకాలను శిష్యులు రాసుకుంటూ ఉండేవారు. "ఓం నిధనపతయే నమః అని చంద్రమౌళీశ్వరుడి పూజచేస్తూ గంటలకొద్దీ ఉండి పోయేవారు. కొన్నిరోజులపాటు స్నానం చేసేవారు కాదు. పీఠాధిపతి స్నానం చెయ్యకుండా ఉండకూడదని శిష్యులు బిందెతో ఆయనపై నీళ్ళు పోసేవారు. ఆయన తనలోతాను అలా రమించిపోతూ ఈశ్వరదర్శనం చేస్తూ ఉండిపోయేవారు. ఆయన త్రికాలవేది. వారికితెలియని విషయం ఉండేది కాదు. ధ్యానంలో ఉండి అన్నీ చెప్పే వారు. ఒకసారి ఆయన ధ్యానంలోనే హఠాత్తుగా తేరుకుని, నేపాల్ ప్రభువులకు ఇవ్వమని శిష్యులకు ఒక ఉత్తరం రాసి ఇచ్చి పంపారు. "తొందరలోనే మీ ఉపద్రవం తగ్గిపోతుంది. మీరు రాజ్యాధికారం తిరిగి పొందుతారు" అని ఆ ఉత్తరంలో ఉంది. స్వామి చెప్పినట్లే నేపాల్‌రాజుకు ఉపద్రవం వచ్చింది. మళ్ళీ దానిని తట్టుకుని రాజ్యం నిలుపుకున్నారు..

# ముప్పై నలభైయేండ్ల క్రితం జిల్లెలమూడి అమ్మను దర్శించి, అమ్మచేతి ముద్దలు తిన్నాను

## -ఇప్పుడా అమ్మక్షేత్రంలో అందర్నీ 'అమ్మలు'గానే చూసాను!!-



అమ్మత్వం అంటే అమృతతత్త్వం. 'అమ్మ' అన్న ప్రసాద రసాన్నత్వం కించెత్తయినా పోలేదు. ఆ రోజున చూసిన వారందరూ ఎనిమిది పదుల వయసుపై వారైనా చేతికర్రలు లేకుండా నడుస్తున్నారు. చేతి నొప్పులు లేకుండా అన్న ప్రసాదం వడ్డిస్తున్నారు. ఊరు మారలేదు. అక్కడ నోరూరించే రుచ్య పదార్థాలు మారలేదు.

"ఎవరినీ చేయిపెట్టి దేహీయని ధనం అడగకండిరా! నేను వెలిగించిన పొయ్యి, ఆ గంగాళాలు అక్షయ పాత్రలు! అవి మెతుకులీనకుండా ఉండవు. అంతటి విపరీతమే వస్తే, వెళ్ళి ఇంటికో పిడికెడు బియ్యం అడగండి, వచ్చినవారందరికీ కడుపునిండా అన్నం పెట్టండి. అన్న అమ్మ అనసూయమ్మ.

**గోరంత ఊరిలో కొండంత మనసుగలవారున్నారు. ఊరు మారలేదు. ఊరిలోని ఇళ్ళు మారలేదు. మేడలు లేవు. ఆ వాడలో రోడ్లు అలాగే ఉన్నాయ్!**

'అమ్మ' తనకు పెళ్ళి చేసింది. ఆ చలవతోనే ఇంతవాణ్ణయ్యాను అనిన చక్కా శ్రీమన్నారాయణే నాలుగైదు రెండంతస్థుల ప్లాట్స్ కట్టాడు. ఆధునిక వసతులు కల్పించాడు. ఇంకా కట్టి లాభాపేక్షలేకుండా విక్రయిస్తానన్నాడు. అతని కృతజ్ఞత, జీవన సరళి చూస్తుంటే అమ్మ పట్ల కృతజ్ఞతాభావం వెల్లువలై పారుతూంది.

గోపాలన్నయ్య (కె.బి.జి. కృష్ణమూర్తి), రవిబాబు (అమ్మ రెండవ కొడుకు) అమ్మ పెద్దకోడలు, ఆమె కూతురు హైమ, వసుంధరమ్మ ఇలా ఎందరో! ఎప్పట్నుంచి 'అమ్మ'తో ఉన్నవారో– నాకు 'అమ్మ'లయ్యారు. ఇలాటి దైవిక కార్యాలో వడ్లగింజల్లోని బియ్యపు గింజలా కలిసిపోయి, మమతాసమతలు కలబోసే (మా) పి.ఎస్సార్ ఆంజనేయప్రసాద్, ఆంజనేయుడే అనుకోండి– సర్వసత్కార్యాల్లోనూ భాగం పంచుకుంటాడు. భాగ్యంగా తలపోసి, అంకిత భావంతో పని చేస్తాడు. సాహిత్య భువన విజయాల్లోనూ ఉంటాడు, సారస్వత కార్యక్రమాల్లోనూ ఉంటాడు. భక్తి కార్యక్రమాల్లోనూ ఉంటాడు.

అక్కడ నాకు జరిగిన ఆశ్శీః సత్కారపత్రంలో అమృతవాక్కులు వ్రాసి వాక్భూషణ చేసినవాడూ ఆయనే. తాను నాకు భోగి పళ్ళలా బంతిపూలు శిరముపై సరముల్లా పోస్తూ అందరి చేతా భోగిపళ్లు పోయించిందీ ఆయనే! గోపాలన్నయ్య, రవి తమ్ముడు, నాదెళ్ల లక్ష్మణరావు, అన్న శ్రీమన్నారాయణ, దివాకర్– ఇలా ఎందరో! నా మతిమరుపులో మరచిపోయినవారు కొందరున్నారు. వారందరికీ శిరసా, మనసా వాచా కృతజ్ఞతలు. అమ్మ ఊరు కాబట్టి అందరూ నన్ను మరచిపోలేదు. తల్లిపుట్టిల్లు మేనమామకు తెలియదా అన్నట్లు అందరూ నన్నెరిగినవారే.

ఇంతకన్నా అహరమూ ముఖ్యంగా సమాజమార్పు కోసం అహరమూ ఆవేదన పడుతూ తన అంతరంగంలోను ఆదిశంకర భగవత్పాదులు తిరిగిపుట్టాలి. ఆయన తిరిగి అవతరిస్తేనే ఈ దేశంలోని ప్రజలు అనుదినమూ ఉషఃకాలంలో ప్రశాంతంగా లేచి సుఖంగా తమ పనులు చేసుకుని పోతుంటారని భావించే రచనా పథికుడు నా తోడల్లుడు వడ్డాది సత్యనారాయణమూర్తి, నా మరదలు సౌభాగ్యవతి భాస్కరం అక్కడే ఉండడం నాకెంతో ఆసరా అయింది. చిక్కచీకటిలో శ్రీ సూర్యనారాయణుడు తోడైనట్లు నా రెండకుమార్డు నారాయణరావు అండగా రావడం వలన నందకిశోరుని పింఛంలా ఉల్లాసంగా పర్యటించకలిగాను. క్రమశిక్షణ కలిగి, అమ్మ నెలకొల్పి అమ్మ విద్యాలయాల్లో చదువుకుంటున్న బాలబాలికలు పైరుపచ్చని కుందనఛాయగల



**జిల్లెళ్ళమూడిలో సత్కారం అందుకుంటున్న గోటేటి శ్రీరామారావు**

ఒకే యూనిఫారమ్ దుస్తుల్లో వచ్చి 63 లక్షల లలితా సహస్రనామాలు చదవడం, అమ్మ హైమ ఆలయాల్లో కుంకుమ పూజలు చేస్తున్న పుణ్య స్త్రీలు, నాగేశ్వరాలయ పరిసరాల్లో వేదపఠనం చేస్తున్న విద్యార్థులను చూస్తుంటే నేనే లోకం వెళ్ళానన్నది నాకే తెలియడం లేదు. ముదురు చీకట్లు ముచ్చటగా ముసురుకొస్తున్న రాత్రి ఏడుగంటల సమయాన ఒక్కొకరింటికే వెళ్ళి రావడంతో ఆనందం తుళ్ళి తుళ్ళి వచ్చింది. మరోసారి జిల్లెలమూడి వెళ్ళగలనో లేదో అనే సంశయముతో ఆ కుగ్రామంలో అణువణువునా సంచరించాను.

## సాయీ - అమ్మా ఒక్కటే

అక్కడి వారెంత ఆప్యాయంతో పిలిచినా, సాయినాథుడు పిలువనిదే షిర్డీ, అమ్మ ఆజ్ఞలేనిదే జిల్లెలమూడి వెళ్ళలేము. వాళ్ళు కాళ్ళకు పగ్గాలు వేసి లాక్కోవాలి. 40 ఏండ్ల తరువాత జిల్లెలమూడి వెళ్ళినా– ఇంట్లో బషీర్‌బాబా గురుని సమక్షంలో సాయీ ఉత్సవాలు చేసిననూ, రెండు దశాబ్దాల తరువాతగాని షీర్డీ వెళ్ళలేదు. ●

**SRI RAJARAJESWARI JEWELLERY**

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653


*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# ఆంధ్రప్రదేశ్‌ను కోస్తా, రాయలసీమ, తెలంగాణాలను విడివడ చేసే బదులు, 23 జిల్లాలనూ 23 పాలనా జిల్లాలుగా విడివడ చేసి, 23 గురు ముఖ్యమంత్రులైతే కీర్తి ప్రతిష్టలు పెరగవచ్చునేమో!

గాంధీ, నెహ్రూ జిన్నాలు కలిసి, భారత స్వాతంత్ర్య ప్రసవకాలంలోనే దేశాన్ని మూడుగా విడివడడానికి కారకులయ్యారు. వల్లభాయ్ పటేల్ సాహసం చేయకపోతే నిజాముతో నాలుగు ముక్కలయ్యేది. ఆంధ్రులు భాషా రాష్ట్రం కోసం పోరి భాషా రాష్ట్రాలుగా విడిపోవడానికి కారకులయ్యారు. అందు గుండెకాయ వంటి మద్రాసు నగరం పోగొట్టుకున్నారు. ఊపిరితిత్తులవంటి బళ్ళారి, బరంపురం, హోసూరు వంటి ప్రాంతాలను ఒరిస్సా, తమిళ, కర్ణాటక పొరుగురాష్ట్రాలు లుటుక్కున మ్రింగేసాయ్. అక్కడక్కడ ఉన్న తెలుగువారు నల్లేరు తీగపై బండపడ్డట్టు నలిగి పిగిలిపోతున్నారు.

పటేల్ ధర్మమాయని, నిజాము రాష్ట్రంలోని తెలుగువారు రజాకార్లతో నలిగి పోతున్నారని విశాల హృదయంతో విశాలాంధ్ర పేరున వారిని కలుపుకుందామని కమ్యూనిస్టువారు సలహాయివ్వడంతో పాపం త్యాగస్వభావంగల బూర్గుల రామకృష్ణా రావు తన ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసి దారియివ్వడంతో కర్నూలు రాజధానీ్నీ, హైకోర్టుల గుంటూరులకు నామంపెట్టి, ఆదరాబాదరా అన్నీ హైదరాబాద్‌కు చేర్చేసి, అక్కడున్న కొండలను పిండిచేసి, వాగుల నోటమట్టికొట్టి, చెట్లనూ, గిట్లనూ భూస్థాపితం చేసి, ఆకాశమంత ఎత్తుకు మిద్దెలూ, మేడలూ, అంతస్థుల భవనాలు కట్టి, టెక్కుగా హైటెక్‌సిటీని కట్టి, హైదరాబాద్ సికిందరాబాద్ నగరాల లెవెల్ను హైలెవల్ చేసారు. దీనితో దేశభక్తి అమితంగా పెరిగిపోయిన సినిమావారు చౌకగా స్థలాలు, వడ్డీలేని ఋణాలు దొరుకుతాయని వెళ్ళి, అంతవరకూ ఉసురూ, ఊపిరీ పోసిన మద్రాసు కోడంబాకమ్, వడపళని, పోరూరుల్ని ఏకం చేసి సుందర, సుహాస, సుమమందిరంగా ఉన్న ఆంధ్రా హాలీవుడ్‌కు మన్నుకొట్టారు. జూనియర్ ఆర్టిస్టులు, చిన్నకళాకారులు అక్కడకు వెళ్లలేక ఆత్మాహుతులు చేసుకున్నారు.

అటు కర్నూలు రాజధానికిచ్చిన విడాకులూ, ఇటు గుంటూరు హైకోర్టుకు కొట్టిన శల్యూట్ ఆంధ్రాహాలీవుడ్‌ను నేలమట్టం చేసిన త్రివిధపాపాలను త్రిలింగ క్షేత్రాల పరమేశ్వరుడు చూచి, మీలోమీరు కొట్టుకుచావండిరా యంటూ శాపమిచ్చి నట్లు తెలంగాణా పోరాటం, సీమాంధ్ర ఆరాటంతో అగ్నిపర్వతం భగ్గుమన్నట్టు భగ్గుమంటున్నాయ్. ఆస్తులను దగ్ధం చేశారు. ఇల్లుకాలిందని ఏడవకుండా బొగ్గునెలా అమ్ముకుందామా అనే పరిస్థితి కలిగించారు. ●




## సం-భావనశ్రీ

82వ సంవత్సరంలోనికి వస్తున్న శ్రీ గోటేటి శ్రీరామారావు గారికి ఇరవయ్యో వసంతంలోనికి అడుగుపెడుతున్న 'ప్రముఖాంధ్ర'కు రాధశ్రీ శుభాశీస్సులు.

కం॥ ప్రముఖాంధ్ర మాసపత్రిక
విముఖుల సుముఖులను జేయు విజ్ఞానంబై
విమలంబగు విలువలతో
సుమకోమల భావములను స్ఫురణకు దెచ్చున్!!

కం॥ నాటికి.. ఈనాటికి...ఏ
నాటికి ఎడిటర్లలోన నంతవ్యుండొ
గోటేటి వంశ చంద్రుని
సాటికి రాగలిగినట్టి జ్ఞానులు గలరే?

కం॥ చెన్నపురంబున నుండియు
సన్నుతులను సతము గొనెడి సంపాదకుడై
పెన్నును మురళిగ మార్చుచు
నెన్నందగినట్టి రచనలెన్నియొ గూర్చెన్!!

కం॥ సంపాదకత్వమందున
నింపొదిగ మనము నుంచి నిశ్చలమతియై
చంపూకావ్యము మాదిరి
శంపాన్విత మేఘమువలె చక్కగా వ్రాసెన్!!

కం॥ ఆతనికి శుభము కలుగగ
ఆతడు జయమొంద నటుల నభినందనగా
జోతల నందించుటకై
చేతులు నే మోడ్చు చుంటి సిత హృదయుడనై!!

– పద్యమౌళి, పద్యభాషి, అసాధారణ ధారణా ధురీణ, కందకవిసార్వభౌమ
డా. రాధశ్రీ


ధర రూ. 200/- మాత్రమే

# ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు

Fengshui Lucky Coins



ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణం సాధారణ నాణం వలె గుండ్రంగా వలయాకారంలో ఉండి మధ్యలో రంధ్రంతో ఉంటుంది. మధ్య రంధ్రం భూశక్తిని, నాణం యొక్క వలయం స్వర్గశక్తిని సూచిస్తుండగా ఆ నాణానికి కట్టబడియున్న ఎర్రరిబ్బన్ మానవశక్తిని సూచిస్తుంది. అంటే మానవ, స్వర్గ మరియు భూ శక్తులను ఐక్యం చేసి ఆ రెండు ప్రాంతాలందుగల సంపదను ఆకర్షించే అయస్కాంతంగా పనిచేస్తుంది ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు. ఈ నాణాలను బిల్‌బుక్, ఆర్డర్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, లాకర్, బీర్వా, గల్లాపెట్టె, కంప్యూటర్, బ్రీఫ్‌కేస్ మొదలైనవాటిల్లో ఉంచితే ఇక ఆ పెట్టిన చోట మనీ రొటేషన్ బాగుంటుంది అంటే ధనానికి కొరతే ఉండదు. మనీపర్సు, సూట్‌కేస్‌లో పెట్టుకుని మీతోపాటు నిరంతరం ఉంచుకుంటే ఎల్లవేళలా విజయం మీదే!

✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam

Since 1975

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

Ph. : 044-24837505, 09840259871

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



85

## పధ్నాలుగవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

**8. తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్**
**ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత.**

**వ్యాఖ్య :-** తమోగుణము అజ్ఞానజనితమైనది. అది జీవుని మోహపెట్టి అతనికి అవివేకమును గలుగజేసి సంసారమునబడవైచి బంధించుచున్నది, దట్టమగు మేఘము సూర్యుని గప్పిన చందమునను, నల్లటి గాజుచిమ్నీ దీపమునకు పెట్టిన చందమునను తమోగుణావృత్తుడుగు జీవుని పరిస్థితి ఉండును. 'సర్వ దేహినామ్' అని చెప్పుటవలన వివేకవంతులను, ఆత్మజ్ఞానయుతులను దప్ప తక్కిన వారినందఱిని అది ఆవరించుచునే యుండునని గ్రహించవలెను. ముముక్షువులకు వారివారి ప్రయత్న తీవ్రతనుబట్టి అది క్రమముగ తొలగిపోవు చుండును. అయితే ఒకనికి తమోగుణము ఉన్నదా, లేదాయని తెలిసికొనుట ఎట్లు? మత్తు, సోమరి తనము, అతినిద్ర, అజాగ్రత, బద్ధకము మున్నగునవి ఎవనికుండునో, ఆతనికి తమోగుణము పూర్తిగా కలదనియే గ్రహించవలెను. అట్టి లక్షణములను ముందుగనే తెలిసికొని, వానిని నివారించుటద్వారా అంధకార సదృశమగు ఆ తమోగుణమును హృదయము నుండి దూరముగ పారద్రోలవలెను. ఏలయనిన, ఈ తమోగుణ, రజోగుణములు జీవుని గట్టిగ బంధించివైచి సంసారసాగరమున పడవైచి దైవమున కాతనిని దూరునిగ జేయుచున్నవి (నిబధ్నాతి). కాబట్టి ముముక్షువులు వాని విషయమున కదుజాగరూకులై మెలగవలెను.

'భారత' - (భరతవంశమందు జన్మించిన ఓ అర్జునా!) అను ఈ సంబోధన పదము ఈ అధ్యాయమున పెక్కుతూర్లు వడబడుట గమనింపదగినది. ఎట్లనిన-

(1) సంభవః సర్వభూతానాం తతో భవతి భారత (14-3)

(2) ప్రమాదాలస్యనిద్రాభిస్తన్నిబధ్నాతి భారత (14-8)

(3) సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత (14-9)

(4) రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత (14 - 10)

(5) రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ (14-12)

ఈ ప్రకారముగ ఒకే అధ్యాయములో ఒకే సందర్భమున 'భారత' అను పదమును ఇన్నిసార్లు ప్రయోగించుటలో ఏదైన విశేషముండియే యుండవలెను. అదియేది యనిన 'భా' అనగా ప్రకాశము (జ్ఞానము) అద్దానియందు 'రతః' - ఆసక్తుడవు కమ్ము-ను అర్థము ఈ పదముద్వారా అర్జునునకు సూచింపబడుచున్నది. 'ఓ అర్జునా! ప్రకాశస్వరూపమై, త్రిగుణామాలిన్యవర్జితమూ, అతి నిర్మలమైనట్టి నీ స్వస్వరూపమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుము. నీవు అంధకారరూపములగు ఈ త్రిగుణములతో జేరినవాడవు కావు. అవి మాయా (ప్రకృతి) జన్యములు. నీవో తద్విలక్షణుడవు. జ్ఞానప్రకాశ సచ్చిదానంద స్వరూపడవు. కావున అట్టి ప్రకారూప నిజాత్మతత్త్వ ఉన్మస్థితుడవై త్రిగుణాతీతుడవై పఱగుము' అని హెచ్చరించుటకై కాబోలు ఇన్నిసార్లు 'భారత' అను పదమును భగవానుడు ప్రయోగించిరి.

**9. సత్త్వం సుఖే సఙ్జయతి రజః కర్మణి భారత**
**జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఙ్జయత్యుత.**

**వ్యాఖ్య :-** ఇంతదనుక చెప్పిన భావములనే బోధనాదార్ఢ్యముకొఱకై మఱల తెలియజేయుచున్నారు. సత్త్వగుణము ప్రాపంచికసుఖమునందును. రజోగుణము ప్రాపంచిక కర్మయందును, తమోగుణము నిద్రాప్రమత్తతలయందును జీవుని చేర్చుచున్నవి.

జీవుని సత్త్వగుణము ఆవరించినచో దీపముపై గాజు చిమ్నీ బోర్లించనట్లుండును. జీవుని రజోగుణము ఆవరించినచో దీపముపై అలకని గంప బోర్లించినట్లుండును. జీవుని తమోగుణము ఆవరించినచో దీపముపై కుండ బోర్లించినట్లుండును. అని శ్రీరామకృష్ణ పరమహంస ఒక సందర్భమున తెలిపియుండిరి. కావున మూడును జ్ఞానదీపమును, ఆత్మదీపమును ఏదో విధముగ కప్పునవే అయియుండుటచే వానిని దాటి వైచి ఆత్మస్థానమును జీవుడు చేరవలసియున్నది. ఈ త్రిగుణముల వ్యవహారమును జూచియు, నిత్యనిర్మలుడగు జీవుడు వానికి వశుడై ప్రవర్తించుట జూచియు భగవాను డాశ్చర్యమును వెలిబుచ్చుచున్నాడని 'ఉత' (ఆశ్చర్యము) అను పదముచే వ్యక్తమగుచున్నది.

**10. రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత**
**రజః సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా**


**వ్యాఖ్య :-** (సత్త్వాది) త్రిగుణములందును ఎయ్యది జీవునియందు అధికముగా నుండునో, అది తక్కినవానిని అణగద్రొక్కి వర్తించుచుండును. కావున సాధకుడు మొట్టమొదట సత్త్వగుణమును బాగుగ నభ్యసించి దానిచే రజోగుణ తమోగుణములను త్రొక్కివైచి, ఆ పిదప ఆ సత్త్వగుణమునుగూడ దాటి నిర్గుణపరమాత్మస్థానమును జేరవలయును.

**11. సర్వద్వారేషు దేహేఽస్మి న్ప్రకాశ ఉపజాయతే**
**జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత.**

**వ్యాఖ్య :-** ఒక్కొక్క గుణము అధికముగానున్నప్పుడు జీవుడు ఒనర్చు కర్మములున్ను, దానికనుగుణముగనే యుండును. అతడు భుజించు ఆహారము, మాట్లాడు పద్ధతి, నడక సమస్తము ఆ గుణముల ననుసరించియే యుండును. అనగా సత్త్వగుణము అభివృద్ధినొందియున్నప్పుడు జీవునియొక్క సమస్త చర్యలు సాత్వికముగ, ప్రకాశ యుతముగ, జ్ఞానవంతముగనుండును. ఒక ఫలము బాగుగ పండియున్నప్పుడు దానిని ఎక్కడ కొరికి చూచినను తీపిగనే యండును గదా! సత్త్వగుణయుతుడు మాట్లాడునప్పుడు ప్రశాంతముగ మాట్లాడును. భుజించునపుడు సాత్త్వికాహారమునే భుజించును. చదువునపుడు ఉత్తమ గ్రంథములనే చదువును. ఆలోచించునప్పుడు చక్కని భావములనే ఆలోచించును. ఈ సత్యమే ఈ శ్లోకమునందు వెల్లడింపబడినది. ఈ ప్రకారమగు ప్రశాంతత, జ్ఞానప్రకాశము సమస్తేంద్రియముల నుండియు ఎపుడు వెల్లివిరియునో, అప్పుడా వ్యక్తి యందు సత్త్వగుణము అధికముగానున్నదని వెంటనే గ్రహించవచ్చును. దీనినిబట్టి ఒకడు సాధనయందు అభివృద్ధినొందినది లేనిది స్పష్టముగా తెలిసికొనుటకు అవకాశమేర్పడుచున్నది. వాని ఆచరణ చూచిన చాలును, వాని ఇంద్రియ ప్రవృత్తులు చూచిన చాలును. భగవానుడు ఈ శ్లోకమునందును, రాబోవు రెండు శ్లోకములందును జీవుని చరిత్ర శుద్ధి, అంతస్తు కనిపెట్టుటకు చక్కని కొలత వస్తువును ప్రసాదించిరి. వారి వారి ఆచరణయే ఆ కొలత సాధనము. కాబట్టి ప్రతివారును తమతమ దైనిక ఆచరణను పరీక్షించుకొనుచు తమయం దేగుణము ప్రవృద్ధమై యున్నదో బాగుగ కనిపెట్టి సాధనాతిశయముచే తమస్సు నుండి రజస్సునకు, రజస్సు నుండి సత్త్వమునకు, సత్త్వము నుండి విశుద్ధ సత్త్వము నకు లేక గుణాతీత స్థితికి మారుటకై ప్రయత్నించవలయును. సత్త్వగుణమునకు విభీషణుని దృష్టాంతముగ చెప్పవచ్చును.

(తరువాయి వచ్చే సంచికలో)

# చెప్పుకోండి చూద్దాం



మాధవునికైనా పట్టుపీతాంబరం కావాలి. మాధవుని ప్రేమకోసరం కాత్యాయని వ్రతం చేసిన గోపికలు మాధవునికిష్టమైన పట్టుచీరలనే ధరించారు. ధరనూ, మురళీధరుణ్ణీ పరమపవిత్రంగా ప్రేమించిన రాధమ్మ పట్టుచీరా రవికెలనే ధరించి మాధవుని మోహనాన్ని పొంది మురళీధర సమ్మోహ నాంగుని తన ఛెంగున తన ముడి వేసుకుని దేహంలో దేహంగా కలిసిపోయి, రాధే రాధే అంటూ రాసేశ్వరిగా పునీతురాలైంది. కలియుగ దైవంగా కీర్తి సంకీర్తిల నొందు తున్న ఏడుకొండలవాడు, పట్టు వస్త్రాలను ధరించిన శ్రీదేవి, భూదేవిలకు హృదయ స్థానమిచ్చి, తానూ పట్టుపీతాంబరము ధరిస్తున్నాడు.కంచినుంచీ వచ్చిన చెవికమలాల పెద్దాయన శుద్ధ బ్రహ్మతేజస్సుతో పట్టు పీతాంబరములు, పట్టు చీరలను చెన్నపట్టణానికి తెచ్చి విక్రయ కేంద్ర స్థాపనం చేసి త్యాగరాజనగర్ హృదయ స్థానమును చేసుకుని దేవదేవేరీల అలంకరణములకూ సుమంగళుల లలరిస్తూ, రెండవ ప్రపంచ సంగ్రామం వచ్చి, చుట్టుప్రక్కల వారు భీతిల్లి, చెన్నయ్ విడిచి పారిపోయినా, కంచి వరదుని కృపతో కపాలీశ్వరుని కృపతో ఇక్కడే ఉండిపోయాడు. ఆ పెద్దాయన శివసాయుజ్యం చెందేనాటికి, ఈ చిత్రంలో ఉన్న కుర్రవాడు పది, పదేండ్ల వయసు లోపలివాడు. లోకమెరుగనివాడు, లౌకిక మెరుగని వాడు. పట్టునూలుకన్నా మెత్తనైన మనసు వాడు. వామనునిలా ఎదిగిన కొద్దీ ఒదిగాడు. ఏడుకొండల వానిచే పట్టు వస్త్రాలనల్లి ధరింపచేసాడు. త్యాగరాజనగర వ్యాపారస్థలాన్ని విస్తృతపరచి, రాగరాజు త్యాగ రాజుకు రెండవ తిరువయ్యారు చేసి సంగీతారాధన చేస్తూన్న భోజరాజులా చెన్నయ్‌ను, సంగీత, సాహిత్య, నృత్య కళోపాసకునిగా కీర్తి నొందాడీ ధ్రువునిల్లాంటి పిడుగు.

(ఆ తండ్రి యెవరో, ఆ తండ్రికి మించిన తనయుడెవరో చెప్ప గలరా? చెప్పలేనివారీ సంచిక లోని 21వ పేజీ చూడండి!)



(జవాబు 21వ పేజీలో)

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

b-d

**Bhimas Deluxe Hotel**

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

